
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
27 సెప్టెంబర్ 2025
Follow :





- జంట జలాశయాల నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరడంతో ప్రమాద హెచ్చరిక
- గండిపేట జలాశయం 12 గేట్లు, హిమాయత్ సాగర్ జలాశయం 9 గేట్లు ఎత్తివేత

# జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (జనం సాక్షి) :** కుండ పోతగా కురుస్తున్న వర్షాలతో గండిపేట జలాశయం కు వరద ఉధృతి గరిష్ట స్థాయికి చేరుకొని జలాశయం నిండుకుండలా మారింది. గత కొన్ని రోజుల్లో నుంచి ఎదతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అధికారుల అప్రమత్తమై నీటిని దిగువ ప్రాంతాలకు ఒక్కో గంట చొప్పున గేట్లను పెంచుకుంటా పోతూ దిగువకు వదులుతున్నారు. గురువారం నుంచి కురుస్తున్న వర్షాలకు గండిపేట జలాశయ వరద ఉధృతి హెచ్చరికగా మారింది. గండిపేట జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 17.90 అడుగులు కాగా, జలాశయంలోకి ఇన్ఫ్లో 8000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరి 3.716 క్యూసెక్కుల వరద జలాశయంలోకి వచ్చి చేరింది. దీంతో జలమండలి అధికారులు 10668 క్యూసెక్కుల నీటిని 12 గేట్లు 9 అడుగుల ఎత్తు పైకెత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు. ఇక అంతే వరద ప్రభావంతో హిమాయత్ సాగర్ జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఈ జలాశయ పూర్తి స్థాయి నీటిమట్టం 1763,50 అడుగులు కాగా, 1762.95 అడుగుల వరకు మీరు వచ్చి చేరి 2.78 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చింది. 17077 క్యూసెక్కుల నీటిని 9 క్రస్ట్ గేట్లు 6 అడుగుల మేర పైకెత్తి నీటిని ఈసీ దిగువ ప్రాంతాలకు వదిలారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రాజేంద్ర నగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, గండిపేట తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర సహాయ చర్యలు పునరావాస కేంద్రాలపై సమీక్షించారు. మరోవైపు, ముందస్తు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు రాజేంద్రనగర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు, నార్సింగ్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు మీదుగా నీరు బ్రిడ్జి పై నుండి ప్రవేశస్తుండడంతో రోడ్డును పూర్తిగా మూసివేసి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ ,లా అండ్ ఆర్డర్ పోలీసులు పగడ్బందీ చర్యలు చేపట్టారు.

## చందానగర్‌లో జోయాలుక్కాస్ బ్రిలియన్స్ డైమండ్ జ్యువలరీ షోరూమ్ ప్రారంభం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** వజ్రాలు మరియు బంగారు ఆభరణాల రంగాల్లో ప్రతిష్టాత్మక సంస్థగా వెలుగొందుతున్న జోయాలుక్కాస్ సంస్థ తమ నూతన షో రూమ్ ను శుక్రవారం చందానగర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జోయాలుక్కాస్ గ్రూపు సంస్థ చైర్మన్ డాక్టర్ జోయాలుక్కాస్ మాట్లాడుతూ ' విశ్వ నగరంగా వెలుగొందుతున్న హైదరాబాద్ కు కీలక ప్రాంతమైన శేరిలింగంపల్లి పరిధి చందానగర్ లో వజ్రాలు మరియు బంగారు ఆభరణాల ప్రఖ్యాత సంస్థ జోయ్ అలుక్కాస్ నూతన షో రూమ్ ను ప్రారంభించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రత్యేక భౌగోళిక పరిస్థితిని కలిగి ఉండడంతో పాటు ఆధునిక జీవన విధానం, అద్భుత వ్యాపార క్షేత్రంగా వర్ధిల్లుతుందని, ఇక్కడి ప్రజలు నవీన పోకడలకు తోడు అత్యాధునిక జీవన శైలిని ఆస్వాదించడం అలవాటుగా మార్చుకున్నారని, అందుకే తాము చందానగర్ ప్రాంతంలో జోయాలుక్కాస్ షోరూమ్ ప్రారంభించడానికి ఒక గొప్ప సంకల్పంతో ముందుకు రావడం జరిగిందన్నారు. జోయాలుక్కాస్ లో లభించే వజ్రాలు, బంగారు ఆభరణాలు ఔత్సాహికుల అభిరుచికి తగినట్టు ఉండడంతోపాటు వారి స్ఫూర్తిని ప్రతిబింబించేలా అద్వితీయమైన కలెక్షన్లతో ముందు వరసలో ఉంటాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. నూతన షో రూమ్ ను ప్రారంభించిన సందర్భంగా లక్ష రూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువ కలిగిన వజ్రాభరణాలపై ఒక గ్రాము బంగారు నానం లభిస్తుందని, ఈ సదుపాయం అక్టోబర్ 12 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని చైర్మన్ వివరించారు. చందానగర్ వాసులు, శేరిలింగంపల్లి శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జోయాలుక్కాస్ తెలియజేశారు.

## తాండూరు, వికారాబాద్ రోడ్ల అభివృద్ధికి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

### నితిన్ గడ్కరీతో స్పీకర్ సమావేశం



**నాగ్‌పూర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని నాగ్‌పూర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి, తాండూరు, వికారాబాద్ నియోజకవర్గాల్లో రోడ్ల అభివృద్ధి కోసం విజ్ఞప్తి చేశారు. తాండూరు నియోజకవర్గంలో మన్నెగూడ - వికారాబాద్ - తాండూరు - జహీరాబాద్ - బీదర్ రోడ్డు (135 కి.మీ.), తాండూరు - పెద్దేముల్ - కోట్పల్లి - మోమిన్‌పేట్ - సదాశివపేట్ రోడ్డు (63 కి.మీ.), మారేపల్లి - మదనంతపూర్, రొంపల్లి - బంటారం రోడ్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. అలాగే, వికారాబాద్ నియోజకవర్గంలో కోకపేట్ - మోమిన్‌పేట్ - బుదేరా రోడ్డు, వికారాబాద్ - మోమిన్‌పేట్ రోడ్డు, కొత్తగడి - బంటారం, కేసారం - తోర్మామిడి రోడ్ల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్ల అభివృద్ధి ప్రాంతీయ సంపర్కాలను మెరుగుపరచడంతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని స్పీకర్, ఎమ్మెల్యే కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, మాణిక్ రెడ్డి కూడా పాల్గొన్నారు. నియోజకవర్గాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు వృద్ధి చెందుతాయని వారు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ రోడ్ల పనులు పూర్తయితే తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతమవుతుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.







# గంగారం విలేజ్ అక్రమ నిర్మాణం సీజ్

### జనం సాక్షి'కి అధికారుల స్పందన

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** నెలల తరబడి కొనసాగిన అక్రమాన్ని ఎట్టకేలకు జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు చేశారు. చందానగర్ సర్కిల్ హఫీజ్పేట్ డివిజన్ పరిధి గంగారం విలేజ్‌లో గత కొంతకాలంగా కొంతకాలంగా అధికారుల ఆదేశాలను సైతం బే ఖాతరు చేస్తూ ఓ భవన నిర్మాణదారుడు 800 గజాల స్థలంలో స్టీల్ ప్లస్ ఫైవ్ అంతస్తులలో 36 ఫ్లాట్లుగా భారీ నిర్మాణాన్ని కొనసాగించడం గుర్తించిన జనంసాక్షి దినపత్రిక ఈనెల 22వ తేదీన "అనుమతి 150... అక్రమం 800...!?" అనే ప్రధాన శీర్షికతో హైదరాబాద్ ట్యాబ్లాయిడ్ లో బ్యానరైటంగా ప్రచురించడంతో చందానగర్ సర్కిల్ అధికారగణం కదలి వచ్చి సదరు భవనంపై విచారణ కొనసాగించి నిజాలు నిగ్గు తేల్చారు. అనంతరం భవన నిర్మాణం పూర్తిగా అక్రమమని నిర్ణయించి దానిని శుక్రవారం సీజ్ చేశారు. కొసమెరుపు ఏమిటంటే ఆ భవనానికి జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు లేకపోగా దానిపై కోర్టులో కేసు సైతం ఉండడం విశేషం. త్వరలోనే అక్రమ భవనంపై పూర్తిస్థాయి విచారణ జరిపి సదరు వ్యక్తిపై తగిన చర్యలకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు సిద్ధమవుతున్నట్లు కష్టమవుతుంది


జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారె
సోమవారం
22 సెప్టెంబర్ 2025
అనుమతి 150..
అక్రమం 800..!?
ఆరంతస్తుల భవనం..
36 పోర్షన్ల భారీ నిర్మాణం
22 Sep 2025 - Page 1
https://epaper.janamsakshi.org/clip/398730

## సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్
# పల్ల వెంక రెడ్డికి శంషాబాద్‌లో ఘన స్వాగతం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్26 (జనం సాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. జాతీయ మహాసభలు చండీగర్ లో 21 నుండి 25 వరకు జరిగిన మహాస భలలో జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవం గా ఎంపిక అయిన. కామ్రేడ్ పళ్ళ వెంక రెడ్డి కి. జాతీయ మహా సభలలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాలమాకుల జంగయ్యని జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినందు కు వారికి, జాతీయ మహాసభలకు హాజ రైన ఎమ్మెల్సీ సత్యః , పానుగంటి పర్వతాలు. పుస్తకా ల నర్సింగ్ రావు, కె.రామస్వామి, టి రామకృ ష్ణ లకు శుభాకాంక్షలు తెలిపి శంషాబాద్ విమానాశ్ర యంలో మండల కార్యదర్శి నరగిరి వారిని ఘనంగా ఆహ్వానించి సన్మానించారు.అలాగే సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. చందు యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**అబ్దుల్లాపూర్ మెట్టు, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** అబ్దుల్లాపూ ర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్-3 భూ పోరాట కేంద్రంలో తెలంగాణ వీరమహిళ, స్వాతం త్ర్య సమరయోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మానికి మండల కార్యదర్శి అజ్మీరా హరి సింగ్ నాయక్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా భూ పోరాట అధ్యక్షు లు ఆందోజు రవీంద్ర చారి, కార్యదర్శి ముత్యాల యాది రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అపూర్వ మహిళా మణి అని పేర్కొన్నారు. 1919లో వరంగల్ జిల్లా క్రిష్ణాపురం గ్రామం లో దళిత కుటుంబంలో జన్మించిన ఐలమ్మ చిన్ననాటి నుండే సామాజిక అన్యాయాలపై తిరుగుబాటు ధోరణి కనబర్చిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం తెలంగాణ రైతులు, మహిళలు, కార్మికులకు స్ఫూర్తిదాయకమైందని, ఆమె ధైర్యం, పట్టుదల తెలంగాణ రాష్ట్ర సాధనకు కూడా ప్రేరణగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఆమనగంటి వెంకన్న, కాటి అరుణ, వట్టి నవనీత, నారాయణరెడ్డి, ఆవుల యాదగిరి, బాల్ రెడ్డి, యువజన నాయకుడు మధు, విద్యార్థి నాయ కుడు వినోద్ నాయక్, పాండు, సాకలి నరసింహా, వెంకట్, లాలప్ప, సావిత్రి, శ్రీధర్ రెడ్డి, నన్నే షాప్, నీలా పాల్గొన్నారు.


# రామాంతపూర్ ,హబ్సిగూడలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిఆర్



**ఉప్పల్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్‌లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి ,హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8 గ్రీన్ హిల్స్ కాలనీలో హబ్సిగూడ రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించన పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమం లో రామంతాపూర్ రజక సంఘం నాయకులు దానయ్య, జిత్తు, కృష్ణ, రవి, సత్యనారాయణ, ప్రసాద్,విజయ్,చిట్టి,అరుణ్ సాయి, రాజేష్, పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**ఉప్పల్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** చిలుక నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ లో తెలంగాణ మడేలయ్య రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ గారితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ మనందరికీ స్ఫూర్తిదాయకం

- మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి



**తాండూరు సెప్టెంబర్ 26(జనంసాక్షి):** వీర వనిత చాకలి ఐలమ్మ మనందరికీ స్ఫూర్తిదాయకమని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలమ్మ చేసిన పోరాట వివరాలను వివరించారు. నిజాం పాలనలో భూస్వాములు బడుగు, బలహీన వర్గాలను వెట్టిచాకిరీ చేయించుకున్నారని, అలాంటి సమయంలో చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి, దున్నేవాడిదే భూమి అని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ మఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ మణిపాల్, సానిటరీ ఇన్స్పెక్టర్లు ఉమేష్ కుమార్, పాల్గొన్నారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి




**తాండూరు సెప్టెంబర్ 26(జనంసాక్షి):** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల సందర్భంగా అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి కోరారు. శుక్రవారం పట్టణంలో ని మున్సిపల్ కార్యాలయం సమావేశం హాల్లో వర్షాలు, ఇతర సమస్యల పైన అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి యాదగిరి మాట్లాడుతూ వార్డ్ ఆఫీసర్లు మీ మీ ప్రాంతంలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని కమిషనర్ సూచించారు. సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు వర్షం సమయంలో ఎక్కడ నీళ్లు నిలబడకుండా చూడాలని చెప్పారు. సమావేశంలో డి ఈ మణిపాల్, ఏ ఈ కాజా హుస్సేన్ పాల్గొన్నారు.

# గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ ఆవిష్కరించిన రామ్‌రాజ్ కాటన్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** పండుగ సీజన్ దగ్గరపడుతున్న తరుణంలో భారతీయ సాంప్రదాయ దుస్తులలో విశ్వసనీయ బ్రాండ్‌గా పేరు పొందిన రామరాజ్ కాటన్ తన కొత్త 'గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్' ను ఆవిష్కరించిందని రామ్‌రాజ్ కాటన్ చైర్మన్ కె.ఆర్.నాగరాజన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ప్రత్యేక శ్రేణిలో సంప్రదాయాన్ని గౌరవిస్తూ పండుగ వైభవాన్ని ఆస్వాదించాలనుకునే పురుషుల కోసం రూపొందించ బడిందని తెలిపారు. దశాబ్దాలుగా, రామ్‌రాజ్ కాటన్ ఆధునిక అవసరాలకు అనుగు ణంగా స్వదేశీ వారసత్వాన్ని గౌరవిస్తోందని అన్నా రు. తమ గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్ నాణ్యత, సంప్రదా యం పట్ల ఉన్న నిబద్ధతకు ప్రతిబింబం అన్నారు. ఈ కలెక్షన్లు జీవితంలోని గొప్ప సందర్భాల కోసం రూపుదిద్దుకున్నాయని తెలిపారు. అక్కడ సాంప్ర దాయ దుస్తులు కేవలం వస్త్ర ధారణగానే కాకుండా చక్కదనం, ఆనందకరమైన వేడుకల ప్రతీకగా మారతాయని పేర్కొన్నారు.గ్రాండ్ ఫెస్టివ్ కలెక్షన్స్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రామ్ రాజ్ కాటన్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌లలో, ప్రముఖ టెక్స్‌టైల్ అవుట్‌లెట్‌లలో, అలాగే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం
- బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం



**తాండూరు సెప్టెంబర్ 26(జనంసాక్షి):** పట్టణ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ యాదగిరి ని కలిసి బతుకమ్మ పండుగ దేవీ నవరాత్రులు దసరా పండుగ సందర్భంగా మంచి నీరు. లైట్స్ శానిటైజేషన్ ముఖ్యంగా ప్రతి గల్లీ కాలనీలో కుక్కల బెడద అకాల వర్షాల కారణంగా డ్రైయిన్ వ్యవస్థ లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవడం పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సానుకూలంగా స్పందించి అన్ని వ్యవస్థలను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దోమ కృష్ణ, కందనేలి సంగమేశ్వర్, చాకలి బిచ్చప్ప, ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ కృషిచేస్తాం

**ఓయూ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన ఎన్జీఓఎస్ స్టాఫ్ అసోసియేషన్ ఎన్నికల సమావేశంలో, నాయకులు అబ్దుల్ ఖదీర్ ఖాన్, వెంకటేష్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉంటామని తెలిపారు. తమ ప్యానెల్ కు ఓటు వేసి గెలిపించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టీఅబ్దుల్ ఖాదర్ ఖాన్ ప్యానల్ మేనిఫెస్టోను విడుదల చేశారు.

# భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనీత ఐలమ్మ

• సామిడి శేఖర్ రెడ్డి



**హయత్ నగర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భం గా భారత కమ్యూనిస్టు పార్టీ హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయం లో మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆమె చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వాములకు, రజాకార్లకు, పెత్తందారులకు వ్యతిరేకంగా విరోచితమైన పోరాటం చేసిన వీరవనిత సాకలి ఐలమ్మ అని అన్నారు. నిరుపేద కుటుంబం లో సద్దుల బతుకమ్మ నాడు పుట్టిన చాకలి ఐలమ్మ చిట్యాల నర్సయ్య ని బాల్య వివాహం చేసుకున్నారు అని వారు తెలిపారు. గ్రామాలలో వెట్టి చాకిరి, బానిసత్వం, "దొరా నీ కాల్మొక్త బాంచన్ అనే నినాదం నుండి దొర ఏందిరో వాడి పీకుడేందిరో " అనే నినాదం ని తెలంగాణ ప్రజా నీకానికి మారుమూల గ్రామాల్లో ఉన్న అట్టడుగు జనానికి నినాదాన్ని ఇచ్చారని వారు పేర్కొన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దూం మొయినుద్దీన్, బీంరెడ్డి నర్సింహారెడ్డి పిలుపు మేరకు తను పండించిన ధాన్యాన్ని కాపాడుకోవడం కోసం గుప్తల సంఘానికి అధ్యక్షురాలుగా నియమతులై, తెలంగాణలో ఉన్న నిరంకుశగా అణిచివేతకు గురి అవుతున్న గ్రామాలను చైతన్యపరిచి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లో భాగస్వాములను చేశారు ఐలమ్మ. వారి పోరాట ఫలితం గానే తెలంగాణలో భూసంస్కరణలు వచ్చాయి. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అక్రుత్యలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి చాకలి ఐలమ్మ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు ఎ.ఐ.టి.యు.సి ఆధ్వర్యం లో సంక్షేమ బోర్డు ద్వారా లేబర్ కార్డులను అందచేశారు. ఈ కార్యక్రమం లో మండల సహాయ కార్యదర్శులు మర్రి శోభన్, కర్నె సుజాత, ఏఐటీయూసీ కార్యదర్శి గోల్కొండ నాగరాజు, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల కార్యదర్శి కొప్పుల సరిత, డిహెచ్ పిఎస్ ఎల్ బి నగర్ నియోజకవర్గ కార్యదర్శి పాల్వయి సురేందర్, మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, శాఖ కార్యదర్శులు సౌజన్య, సోషల్ మీడియా వెంకట్, పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయ ముఖద్వార శంకుస్థాపన

• ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్ కాని గూడ అయ్యప్ప కాలనీ లోని అయ్యప్ప దేవాలయము, కాలనీ ముఖ ద్వారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ ద్వారం అభివృద్ధికి సూచన గా పేర్కొన్నారు. కాలనీవాసులు ఐకమత్యంతో ఉండి కాలనీల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జయరాం, ప్రధాన కార్యదర్శి నరేంద్ర సర్కార్, సలహాదారులు ఈశ్వర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, తిరుపతి రెడ్డి, రాజు గౌడ్, సతీష్, ఫాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయరామ్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు అందజేత



**కేశంపేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని కొత్తపేట్ గ్రామ పంచాయతీ సిబ్బంది కి గ్రామ బీజేపీ యువ నాయకులు పాలాది శ్రీనివాస్ దుస్తులను అందజేశారు. దసరా పండుగ, ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సేవా పక్ష సందర్భంగా కార్మికులకు తన సొంత ఖర్చులతో దుస్తులను పంపిణీ చేసి సన్మానించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ సేవలు అందిస్తున్న కార్మికుల సేవలు గొప్పవని శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమం లో లెంకపోతుల విఠల్ గౌడ్, బోల్గం యాదయ్య, తెల్కల గెల్వా రెడ్డి, చుక్క రాజు, తట్టెపల్లి నర్సింహా, పుట్నాల శ్రీను, పుట్నాల సుధాకర్, పులి శ్రీకాంత్, ఎలగని యాదగిరి , సిద్దమోని శ్రీను, కుమ్మరి శ్రీనివాస్, ప్యారాసాని సాయి పాల్గొన్నారు.

# రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదల పై మీ ప్రతాపమా

• ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలపై హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకం ఎంతవరకు సమంజసమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్, గాలిపోచమ్మ బస్తి ప్రాంతాలలో పర్యటించి ఇటీవల హైడ్రా కూల్చివేత సందర్భంగా నిరాశ్రులైన నిరుపేదలను ఆయన కలిసి పరామర్శించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ 307 సర్వే నెంబర్ లో ఎందరో పేదవారు చాలా సంవత్సరాల నుండి నివాసం ఏర్పరచుకొని ఉంటున్నారని వారి గూడును హైడ్రా కూల్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణలో అత్యంత ఘనంగా జరుపుకునే బతుకమ్మ మొదటి రోజున కూల్చివేతలు చేయడం బాధాకరమన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథుని కలిసి పూర్తి వివరాలను అందజేయనున్నట్లు అని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తాను అండగా ఉండి పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆయా బస్తీల ప్రజలు, బాధితులు పాల్గొన్నారు.



# సంక్షేమ సంఘం నాయకులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

• ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** సంక్షేమ సంఘం నాయకులు అభివృద్ధిలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శుక్రవారం గాజులరామారం డివిజన్ ప్రొఫెసర్ జయశంకర్ కాలనీలోని నూతన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాలనీ అభివృద్ధి కోసం సంక్షేమ సంఘాలు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు విజయరామిరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సుంకరి చందు, చిన్న చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, శివా నాయక్, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు సంగమేష్, ఉపాధ్యక్షులు శ్రీను, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పూజలందుకుంటున్న దుర్గామాత

**మొయినాబాద్ సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాల్లో, వాడవాడల్లో వెలిసిన దుర్గామాత భక్తులచే పూజలందుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు గజ లక్ష్మిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం సమర్పించారు.



# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**మల్కాజిగిరి,సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జ్యోతి నగర్ గ్రౌండ్లో గల ఐలమ్మ విగ్రహానికి కార్పొరేటర్ మేకల సునీతా రామ యాదవ్ మరియు రజక సంఘం ప్రతినిధులతో కలిసి ఆమె శుక్రవారం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ సేవలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ మరియు రజక సంఘం నాయకులు బీఆర్ఎస్ శ్రేణులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్ట్ మండే సురేష్

• ఆయన మరణం బాదాకరం
• జోహార్లు అర్పించిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**మల్కాజిగిరి,సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మల్కాజిగిరి నియోజక వర్గం పరిధిలో గత రెండు దశాబ్దాలకు పైగా వివిధ పత్రికల్లో పని చేస్తూ సామాజిక ఆర్థిక దోపిడీ వివక్షత పట్ల తన వాదనలు వినిపించిన సీనియర్ జర్నలిస్ట్ మండే సురేష్ ఇక లేరు. గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ గురువారం గుండె పోటు కారణంగా మరణించారు. వారి మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శుక్రవారం ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి జోహార్లు అర్పించారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ కె సలీమ సురేష్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. వారితో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు హరి ప్రసాద్, మల్లేష్ గౌడ్, సత్య, సుధాకర్, సురేష్ ఉన్నారు.



# జోరు వానతో ఉప్పొంగిన ఈసీవాగు

- పంటపోలాలో పరవళ్లు నీట మునిగిన పంటపోలాలు, పూలతోటలు



**మొయినాబాద్ సెప్టెంబర్ (జనంసాక్షి):** మండలంలో జోరు వానలు కురియ డంతో ఈసీ వాగు ఉప్పొంగి పంటపోలాలపై పరవళ్లు తొక్కింద శుక్రవారం నాడు ఉదయం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామ సమీపంలో గల ఈసీ వాగు నీటితో కళకళలాడుతూ పరవళ్లు తొక్కింది. దీంతో చుట్టు పక్కల గ్రామాలు, ప్రాంతాల నుంచి ప్రజలు విచ్చేసి ఆనందంగా తిలకిం చారు. ఈసీ వాగు పరవళ్లు తొక్కి పంటపోలాలలో ప్రవహిస్తుండడంతో వరి మళ్లు, కూరగాయల వంటలు, పూలతోటలు నీట మునిగాయి. ఈసీ వాగు పక్కనే ఉన్న అమ్డాపూర్ గ్రామాన్ని తాకుతూ ఉధృతంగా ప్రవహించింది. రక్తమైసమ్మ సమీపం లో ఉన్న ఓ ఫంక్షన్హాల్లో భారగా వర్షం నీరు చేరింది. ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద నీటితో అమ్డాపూర్, బాకారం లింక్ రోడ్డు పూర్తిగా నీటిలో మునిగిపోయింది. రాక పోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత 2-3 సంవత్సరాల తరువాత ఈరోజు వ చ్చిన ఈసీవాగు వరవళ్లు అధికంగా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈసీ చుట్టు పక్కల చూసిన వరద నీరు ప్రవహిస్తు నీటతో జోరుగా ప్రవహించింది. ఈ నీరంతా హిమాయత్ సాగర్ చెరువులోకి తరలివెళ్లింది.

## తలపెట్టిన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలి

- ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 26(జనంసాక్షి):** తలపెట్టిన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం తాండూర్ పట్టణంలో హారిక డిజైనర్ బోటిక్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తలపెట్టిన వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. వినియోగదారుల పట్ల సహనంతో మెలగాలని సూచించారు.స్వయం ఉపాధి నిర్ణయం అభినందనీయమని తెలిపారు. వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని,అద్భుతంగా రాణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపార నిర్వాహకులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడు చింతలపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన టువంటి చాకలి ఐలమ్మ 130 జయంతి కార్యక్రమానికి మూడు చింతలపల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్, మాజీ సర్పంచ్ జాము రవి ముఖ్య అతిథులుగా విచ్చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఓ రాజేశ్వర్, నాయకులు చిన్న, పాల్గొన్నారు.

## ఎడతెరిపి వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు



**చేవెళ్ల, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షానికి వాగు లు పొంగిపొర్లుతున్నాయి. శుక్రవారం ఏకధాటిగా కురిసిన వర్షానికి ప్రజలు ఇబ్బ ందులు పడ్డారు. రైతులు పొలాలకు వెళ్లడానికి అసౌకర్యం కావడంతో ఇండ్లలోనే ఉండే పరిస్థితి నెలకొన్నది. కొన్ని చోట్ల పొలాల మధ్యలో ఉన్న వాగులు పొంగడం తో పొలాలకు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. దేవరంపల్లి, అంతారం, కౌకుంట్ల, తల్లారం గ్రామాల్లోని ఈసీ, మూసి వాగులు పొంగి పొర్లాయి.

# బొంరాస్ పేట 42.4 మి.మీ,దుద్యాల 28 మి.మీ వర్షపాతం నమోదు

- ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి జనజీవనం అస్తవ్యస్తం
- మత్తడి దూకిన చెరువులు
- భారీ వర్షాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి:అధికారులు



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** రాష్ట్రంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో వికారాబాద్ జిల్లాకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. దీంతో బొంరాస్ పేట,దుద్యాల మండలాల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుండి ప్రారంభమై ఏకధాటిగా కురిసిన వర్షానికి జనజీవనం అస్తవ్యస్తమైంది. గడచిన 24 గంటల్లో బొంరాస్ పేట మండల వ్యాప్తంగా 42.4 మి.మీ, దుద్యాల 28 మి.మీ వర్షపాతం నమోదయిందని ఏఎస్ఓ సుమలత తెలిపారు.భారీ వర్షాలకు పలు గ్రామాల్లో రైతులు వేసిన పత్తి పంట పొలాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది.భారీ వర్షాలకు హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి సమీపంలోని బొంరాస్ పేట పెద్ద చెరువు,ఏర్పుమళ్ళ కాకరవాని ప్రాజెక్టు అలుగు పారింది.మత్తడి దూకుతున్న దృశ్యాలను తిలకిం చేందుకు పర్యాటకులు తరలివచ్చారు. పలు గ్రామాలకు వెళ్లే రహదారులు బురదమయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడింది.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యం గా చెరువులు,కుంటలు, కాలువల దగ్గరకు వెళ్లరాదని,విద్యుత్ స్తంభాలను ముట్టుకోవడం గానీ శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండడం చేయరాదని సూచించారు.గ్రామాల్లో పంచాయతీరాజ్, రెవిన్యూ,పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు భరోసా


- మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు భరోసా కల్పిస్తూ కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్యం అందించేందుకు తోడ్పడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన యాలాల వెంకటయ్యకు మంజూరైన రూ.60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్,మల్లప్ప,లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తూరు అనంతయ్య,సాయప్ప,రాఘవేందర్, గోవర్ధన్, ఉన్నారు.

## ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడికి యాజమాన్యం ఆర్థిక సహాయం

**నిజాంపేట్ సెప్టెంబర్ 26(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ఆల్ కాల్ మెటల్ లిమిటెడ్ కంపెనీ లో విధులు నిర్వహించిన సారెగూడెం కు చెందిన పెద్దిరిగారి శ్రీశైలం(40) కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించగా భవిష్యత్తు లో కుటుంబ సభ్యులకు ఆసరగా ఉండాలని ఆర్థిక సాయం అందజేసేందుకు కంపెనీ ఐఎన్ టియుసి యూనియన్ అడ్వైజర్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో ఫ్యాక్టరీ యాజమాన్యం తో శుక్రవారం యూనియన్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెం ట్ సదానందం, ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం శంకర్, జనరల్ మేనేజర్ విశ్వనాథ శర్మ, కంపెనీ ఉద్యోగులు అనంతరం బాధితుడి కుటుంబ సభ్యులకు జీఎం విశ్వనాథ శర్మ చేతుల మీదుగా అందరి సమక్షంలో 5 లక్ష ల రూపాయల చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి యూనియన్ సభ్యులు, సహ ఉద్యోగులు రాజు యాదవ్, బిక్షపతి పాల్గొన్నారు.



## అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహసిల్దార్ దీపక్ సామ్ సాన్




**కొడంగల్ , సెప్టెంబర్ 26(జనంసాక్షి):** అతి భారీ వర్షాల దృష్ట్యా కొడంగల్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ దీపక్ సామ్ సాన్ పేర్కొన్నారు.లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూ దదని సూచనలు చేశారు.ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూ దదు.నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు అని ప్రజలు భద్రత కోసం అన్ని జాగ్రత్తలు పాటించాలని తాహసిల్దార్ కోరారు.

## రాజేంద్రనగర్ జిహెచ్ఎంసిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు జిహెచ్ఎంసి ఉప కమిషనర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ జిహెచ్ఎంసి కార్యాలయ మహిళ అధికారినిలతో సిబ్బందితో కలిసి తీరొక్క పువ్వులతో అమర్చిన బతుకమ్మను ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయ్ చందమామ అంటూ పాడారు.ఈ కార్యక్రమంలో డిపిఒ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ103వ జన్మదిన వేడుకలు

**నిజాంపేట్ అక్టోబర్ 25 (జనంసాక్షి):** అఖిల భారత ధోబి మహాసంఘ్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెదలంక నవ్య ఆధ్వర్యంలో నిజాంపేట లోని ఇందిరమ్మ ఫేస్ 1 కాలనీలో శుక్రవారం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నవ్య మాట్లాడుతూ వీరనారి చిట్యాల ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు, చైతన్యం నేటి దినానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ఫిలిప్స్, గురుమూర్తి,చంద్రయ్య, వాసు, పట్టణాల శ్రీనివాస్ , బలరాం వై శ్రీనివాస్ ,శేఖర్ , వై సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్త

- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 26(జనంసాక్షి):** గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆయన ఓ్రపకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రెండు మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలి పారు.నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలన్నారు. అత్య వసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు.లోతట్టు ప్రాం తాలలోకి ప్రజలు వెళ్ళరాదన్నారు .అదేవిధంగా విద్యుత్ స్తంభాల దగ్గరికి వెళ్ళ రాదని విజ్ఞప్తి చేశారు.అత్యవసరం అయితే నే బయటకు రావాలని కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- ఐలమ్మ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించిన ముప్పా శ్రీనివాస్ రెడ్డి



**కాప్రా, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా నాగారం మున్సిపాలిటీ విజయపురి కాలనీలో దోబీ ఘాట్ ఆవరణంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మ నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస రెడ్డి విచ్చేసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యంనేటి తరానికీ ఎంతో స్ఫూర్తి. భావితరాలకు మహనీ యురాలి తెలిపారు, ఈ కార్యక్రమంలో అన్నం రాజ్ రజక సేవా సంఘం నాగారం అన్నం రాజు నరసింహ రాములు,వెంకటేష్ గారు శ్రీనివాస్, గంగయ్య, హరిబాబు, గణేష్ అర్జున్ నరేష్ రజక సోదరులు పాల్గొన్నారు.

# జాబు కాలెండర్ జాడేది

- ఇచ్చిన హామీలు గాలికేనా...?
- వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ సెప్టెంబర్ 26, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ 2023 తనఎన్నికల మేని ఫెసో టలో తెలిపిన విధంగా జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొపుల రాజశేఖర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంవత్సరము లోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరములు దగ్గర పడుతున్న ఉద్యో గాలు భర్తీ విషయంలో కాలయాపన దోరణికి నిరసనగా మరియు మ్నెక్కు వడిగా అసెంబ్లీ వేదిక రిలీజ్ చేసిన జాబు క్యాలండరు వెంటనే విడుదలచేసి రాష్ట్రంలోని నిరుద్యోగులకు న్యాయము చేయాలని కోరుతూ గత పన్నెండు, పదమూడు రోజులుగా ఆమరణ నిరహరదీక్ష చేస్తూన్న అశోక్ ఆర్యోగం రోజురోజు రోజుకు క్షీణించి పోతున్నదని, వేంటనే రాష్ట్రం ప్రభుత్వం మ్నెద్దు నిద్రను వీడి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వం ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ తరఫున రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ చేశారు, అశోక్ ఆర్యోగం మెరుగు పడే వరకూ ప్రభుత్వం వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు, సానుకూల నిర్ణయాలు తీసుకోకపోతే బిజెపి పార్టీ తరఫున నిరుద్యోగ సమస్యల పట్ల యువకులతో కలసి పెద్ద ఎత్తున ఉద్యమానికి పిలుపునిస్తామన్నారు.

# సొసైటీ అభివృద్ధికి తోడ్పాటును అందించండి

- తట్టేపల్లి సొసైటీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి



**పెద్దేముల్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** తట్టెపల్లి సొసైటీ పరిధిలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని తట్టేపల్లి సొసైటీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం తట్టే పల్లి సొసైటీ ఆవరణలో మహాజనసభను నిర్వహించి, పలు అంశాలను రైతులతో చర్చించి ప్రసంగించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పి.లక్ష్మారెడ్డి, వైస్ చైర్మెన్ అంజయ్య, డైరెక్టర్ ఉప్పరి మల్లేశంలు మాట్లాడుతూ...సొసైటీ పరిధిలో రైతులకు అందరికీ యూరియా సకాలంలో అందేలా చూస్తామని అన్నారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలను చెల్లిస్తే సొసైటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.అసైన్డ్ భూములకు సొసైటీ పరిధిలో రుణా లు ఇవ్వడం కుదరదని, ఇదివరకు రుణాలు తీసుకున్న రైతులు సమయానికి డబ్బులు కట్టాలని సూచించారు.తట్టేపల్లి సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకే కాకుండా ఇతర గ్రామాల రైతులకు కూడా తట్టేపల్లి సొసైటీ పరిధిలో రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు.సొసైటీ పరిధిలో కాకుండా ఇతర గ్రామాల రైతులు సుమారు 5 మందికి నూతనంగా రూ.7లక్షల 90 వేల రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఇతర సంఘాల కంటే తట్టెపల్లి పల్లి సొసైటీ పరిధిలోని రైతులకు ఎక్కువ మొత్తంలో యూరియా సరఫరా చేయడం జరిగిందని అన్నారు. అన్ని ప్రాంతాల, గ్రామాల రైతులకు సొసైటీ నియమ నిబంధనలు ప్రకారం రుణాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.తట్టేపల్లి సహకార సంఘం మీది,మనది, అందరిదని అన్నారు.సొసైటీ పరిధిలో ఓటు హక్కు ఉండి,ఖాతాదారులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు కూడా నియమ నిబంధనల ప్రకారం ఓటు హక్కును కల్పించడం జరుగుతుందని అన్నారు.రైతులు తమ సమస్యలను పాలకమండలి సభ్యుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.అంతకుముందు పలువు రైతులు మహాజన సభలో మాట్లాడుతూ... రైతులకు హెల్త్ ఇన్సూరెన్స్ తప్పకుండా చేయించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ పైన రైతులకు అవగాహన కూడా కల్పించాలని,ఆ దిశగా పాలకమండలి సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు.యూరియా కొరత ఉండటంవల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని, చెరుకు పంటలకు యూరియా ఇప్పటివరకు వేయలేదని, వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు యూరియాను సకాలంలో తెప్పించి సరఫరా చేయాలని కోరారు. సొసైటీకి వచ్చిన యూరియా పక్కదారి పట్టకుండా అర్హులైన రైతులకు అందేలా సొసైటీ పాలకమండలి సభ్యులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు మహాజనసభలో పాలకమండలి సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం సొసైటీ పరిధిలో కాకుండా ఇతర గ్రామాల రైతులకు మంజూరైన రుణాలు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ సి.అంజయ్య, డైరెక్టర్లు ఉప్పరి మల్లేశం,హనుమంతు,రహీం,శంకర్ శ్రీరామ్,దిగంబర్, సొసైటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి,సీఈఓ రాజమౌళి,డీలర్ అంజయ్య, కె.నర్సింలు ,ఏసప్ప, శ్రీనివాస్ రెడ్డి,రాములు, యూసుఫ్, అంబ్రియా నాయక్,మల్లేశం, బాల్ రాజ్, సొసైటీ సిబ్బంది రాములు,జగదీష్,మల్లేశం, విద్యాకర్,మధుకర్, రాము, హరిసుధన్ రెడ్డి, రసూల్,ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

- భవిష్యత్ తరాలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి
- ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** భవిష్యత్ తరాలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ళ మున్సిపాలిటీ కేంద్రంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భం గాఎమ్మెల్యే కాలే యాదయ్య ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర తెలంగాణ ప్రజలకు గర్వకారణం. భవిష్యత్ తరాలకు ఆమె ధైర్యసాహసాలు ప్రేరణనిస్తాయి, అన్యాయాలకు, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి, రైతుల భూముల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానంలో డాక్టర్ విజయలక్ష్మి శిష్య బృందం నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** కలియుగ వైకుంఠ క్షేత్రం శ్రీశ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం పరిధి హిందూ ధార్మిక నృత్య కళాక్షేత్రంలో నిర్వహించ బడుతున్నబడుతున్న ప్రతిష్టాత్మక శ్రీవారి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధి కూచిపూడి నృత్యకారులు తమ ప్రదర్శనను ఇవ్వడం జరిగింది. డాక్టర్ విజయలక్ష్మి నేతృత్వంలో శిక్షణను పొందుతున్న ఊహ శ్రీ, కీర్తి, చైత్ర, మనస్విని, నగహర్షిని, హాసిని తదితరులు ప్రత్యేక ఆహ్వానం మేరకు తిరుమల తిరుపతి దేవస్థానాన్ని చేరుకొని అక్కడి మహతి ఆడిటోరియంలో కూచిపూడి నృత్య రైతులను అద్భుతంగా ప్రదర్శించడం విశేషం. ఆధ్యాంతం ఎంతో కళాత్మకంగా సాగిన డాక్టర్ విజయలక్ష్మి శిష్య బృందం నృత్యానికి ఆహుతుల నుండి విశేష స్పందన లభించింది. చందానగర్ నుండి తరలి వెళ్లి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించిన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శన చేయడం వారి పూర్వజన్మ సుకృతమని చందానగర్ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## అక్టోబర్ 17న మైత్రీ-25 ది ప్రీమియా

### అకాడమీ కళా ఉత్సవం

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** ది ప్రీమి యా అకాడమీ మైత్రీ-2025 ను ఘనంగా ప్రకటిం చింది. ఈ బహుళ-ప్రకార ఉత్సవం అక్టోబర్ 17 న ఉదయం నుండి అకాడమీ క్యాంపస్‌లో నిర్వహిం చనున్నట్లు ఫౌండర్, ఎండీ సిందూరి రెడ్డి శుక్రవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ప్రాథ మిక విద్య నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల లో సృజనాత్మకత, సాంస్కృతిక అవగాహన, ప్రపం చవ్యాప్తంగా పౌర లక్షణాలను పెంపొందించడానికి ఏర్పాటు చేయబడిందన్నారు. మైత్రీ-25లో విద్యా ర్థులు తమ ఎంపిక చేసిన దేశాల సాంస్కృతిని కళ, సాహిత్యం, సంగీతం, నాటక, నృత్య పోటీల ద్వారా ప్రతిబి ంబించగలరని, దేశాల కేటాయింపు మొదట రిజిస్టర్ చేసినవారికి ప్రాధాన్యత విధానంలో జరు గుతుందన్నారు. విభిన్న వయస్సు విభాగాల కోసం వివిధ పోటీలు, రంగులభరిత కళా ప్రదర్శనలు, నాటక, సంగీత, నృత్య కార్యక్రమాలు ఉంటాయ న్నారు. ప్రతి కార్యకలాపం సృజనాత్మకత, సహకా రం, సాంస్కృతిక అవగాహనను ప్రేరేపిస్తుందన్నా రు. ప్రధానోపాధ్యాయురాలు తృప్తి రావు మాట్లా డుతూ మైత్రీ-25 విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, సాంస్కృతిక సౌహార్దానికి అంకితమైనదని తెలిపా రు. ఇది విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించే, ప్రపంచ దృక్కోణాన్ని పొందే, స్నేహబంధాలను నిర్మించే గొప్ప అవకాశాన్ని ఇస్తుందన్నారు. పోటీలో పాల్గొ నాలనుకునే స్కూల్స్, forms.gle/ GtLgsE Gueosj6EpKA ద్వారా రిజిస్టర్ చేసుకోవాలన్నా రు. పూర్తి రిజిస్ట్రేషన్ వివరాలు దేశం ఎంపిక తర్వాత అందించబడతాయని చెప్పారు.

## భారీ వర్షాలు.. పొంగుతున్న వాగులు, వంకలు



**కొడంగల్ ,సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** గురువారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకు ండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్న నేపథ్యంలో స్థానిక కొడంగల్ తహసిల్దార్ దీపక్ సామ్ సాన్ రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాలను తహసిల్దార్ పరిచీలించి,ప్రజల పరిస్థితి తెలుసుకు న్నారు. వాగులు ప్రవహించిన సమయంలో వాగులు దాటుటకు ప్రయత్నం చేయరాదని అత్యవసరరే తప్ప బయటకు రాకూడదని కోరారు.ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఎప్పటికపుడు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# స్కూల్ తరలింపు విషయమై సీఎం దృష్టికి తీసుకెళ్తా

- గర్ల్స్ ప్రైమరీ పాఠశాలతో ఎంతోమంది పేదలకు విద్య
- జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి
- తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం వినతి అందజేత



**హైదరాబాద్ (జనంసాక్షి) :** విజయ్ డైరీ క్వార్టర్స్ పరిధిలో ఉన్న గవర్నమెంట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో, విజయ్ డైరీ యాజమాన్యం ఈ పాఠశాలను తరలించాల్సిందిగా స్కూల్ యాజమాన్యానికి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు స్కూల్‌లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు కలిసి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. విజయ్ డైరీ క్వార్టర్స్‌లోని ఈ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ దశాబ్దాలుగా స్థానిక పేద ప్రజల పిల్లలకు విద్యను అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఈ పాఠశాలను ఒకవేళ తరలిస్తే, వందలాది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే స్థోమత లేనందున అనేక చిన్నారులు చదువు మానేసి చైల్డ్ లేబర్ వైపు వెళ్లే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, విద్యా హక్కు రాజ్యాంగపరమైన హక్కు అని, ప్రతి పేద పిల్లవాడి భవిష్యత్తు రక్షించడానికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె గుర్తు చేశారు. 'పేద ప్రజల కష్టాలు, బలహీన వర్గాల సమస్యలు తెలుసుకోవడం, వారికి పరిష్కారం చూపించడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయం. అందుకే ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేసి తక్షణ చర్యలు తీసుకునేలా చూస్తాను' అని డిప్యూటీ మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా వెలిమెల ప్రమోద్ మాదిగ



**హైదరాబాద్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి) :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, అన్నీ కార్యక్రమాలు విజయవంతం కావడంలో కీలక భూమిక వహించిన వెలిమెల ప్రమోద్ సేవలను గుర్తించి నేడు ఎంఆర్పీఎస్ రాష్ట్ర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని అంబేద్కర్ భవన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ ఇంత గొప్ప భాద్యతను అప్పజెప్పిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి, జిల్లా నాయకులకు, రాష్ట్ర నాయకులకు జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన ఈ నమ్మకాన్ని ఎల్లవేళలా బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు. ఇకముందు చేపట్టే ఎటువంటి కార్యక్రమమైనా విజయవంతం చేయడంలో ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో రామరపు శ్రీనివాస్ మాదిగ ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపద్యక్షులు సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి, రాజు మాదిగ ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, మైసగల్లా బుచేంద్ర మాదిగ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు, MMS రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన అమ్మవారి అవతారము లక్ష్మీదేవి అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు అల్లే రవికుమార్, దేవాలయం కమిటీ సభ్యులందరూ హాజరయ్యారు. **హైదరాబాద్ (జనంసాక్షి) :**

---



ఎన్ఎఫ్‌సినగర్‌లోని శ్రీ రామ కళ్యాణ కామేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చారు. మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వచనాలు పొందారు. ఆలయ కమిటీ చైర్మన్ బొక్క ప్రభాకర్ రెడ్డి, ప్రధాన అర్చకులు శివకుమార్ శర్మ, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలు యాదవ్,కందుల కుమార్. కవాడి మాధవరెడ్డి పాల్గొన్నారు. **ఘట్కేసర్, (జనంసాక్షి) :**

# కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయం

### జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ సారథ్యంలో ముందుకు సాగుతాం
### జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి సునిత గోపీనాథ్ ధీమా



**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** జూబ్లీహిల్స్ గడ్డ బీఆర్ఎస్ అడ్డగా అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉండబోతుందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి సునిత గోపీనాథ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారికంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్‌ని ప్రకటించడంతో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పండగ వాతావరణంలో తమ అభిమానాన్ని చాటుకున్నారు. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి పేరు అధికారికంగా ప్రకటించగానే నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు, ప్రజలు రహమత్‌నగర్ లోని పార్టీ కార్యాలయంలో జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ని కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ తనపై నమ్మకం ఉంచి జూబ్లీహిల్స్ అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో ముందుకు సాగుతామన్నారు. ప్రజల మనిషిగా పేరు పొందిన గోపన్న ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లి విజయమే లక్ష్యంగా సాగుతామన్నారు. ప్రజలే మా బలం, ప్రజలే మా దిక్సూచి అని తెలిపారు. ప్రజాహితమే తమ అభిమతంగా ముందుకు సాగుతామన్నారు.



## సరూర్ నగర్ స్టేడియంలో బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ కమిషనర్ సమీక్ష



**హైదరాబాద్, సెప్టెంబర్ 27 (జనంసాక్షి) :** సెప్టెంబర్ 29న సరూర్ నగర్ స్టేడియంలో బతుకమ్మ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ సరూర్ నగర్ స్టేడియంలో ఏర్పాట్లను ఎల్.బీ.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్, ఏసీ యూసీడీ పంకజ, అధికారులతో కలిసి సందర్శించారు. ఓపెన్ గ్రౌండ్స్, ఇండోర్ స్టేడియం, పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి, ఏర్పాట్లను సమీక్షించారు. వేడుకల సందర్భంగా ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముదస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు.

# ఎస్‌బీఐ స్వచ్ఛతా హీ సేవ





**హైదరాబాద్ (జనంసాక్షి) :** స్వచ్ఛతా హి సేవ (ఎస్ హెచ్ ఎస్) 2025 ప్రచారంలో భాగంగా, ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ శుక్రవారం స్థానిక ప్రధాన కార్యాలయంలో, చుట్టుపక్కల "ఏక్ దిన్ – ఏక్ ఘంటా ఏక్ సాత్" అనే థీమ్‌ను నొక్కి చెబుతూ శుభ్రపరిచే కార్యకలాపాలను నిర్వహించింది. ఎస్‌హెచ్‌ఎస్ 2025 కింద ఐదు స్తంభాల కార్యాచరణ (క్లీన్‌లినెస్ టార్గెట్ యూనిట్లు (సీటీయూలు), క్లీన్ పబ్లిక్ స్పేస్‌లు, సఫాయిమిత్ర సురక్ష శిబిరాలు, క్లీన్ గ్రీన్ ఫెస్టివిటీస్, అడ్వకసీ ఫర్ స్వచ్ఛత) 2025 సెప్టెంబర్ 17 నుండి ప్రారంభమయ్యే ప్రచార కాలంలో రాష్ట్రంలోని లీడ్ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర సీనియర్ అధికారులు నాయకత్వం వహించారు. సుల్తాన్‌బజార్, గుజరాతీ గల్లీలోని ఎల్‌హెచ్‌ఓ ప్రాంగణాలు, రద్దీగా ఉండే వాణిజ్య ప్రాంతాల చుట్టూ నిర్వహించిన శుభ్రతా డ్రైవ్‌తో ప్రారంభమైంది. అధికారులు, సిబ్బంది ఈ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీజీఎం ఎస్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ పరిశుభ్రత అనేది కేవలం పరిశుభ్రత గురించి మాత్రమే కాదు, ఇది మన విలువలు, క్రమశిక్షణ, నాయకత్వానికి ప్రతిబింబం అని అన్నారు. మా శాఖల వెలుపల ఉన్న ప్రాంగణాలు మా స్వంతం కాకపోవచ్చు, అవి శుభ్రంగా, స్వాగతించేలా చూసుకోవడం మా బాధ్యత. మన రోజు ప్రారంభమయ్యే ముందు నిశ్శబ్దంగా పనిచేసే శుభ్రపరిచే సిబ్బందిని కూడా మనం గుర్తించాలి. వారి సహకారం గౌరవానికి అర్హమైనదన్నారు. ఇది ఒక రోజుతో ముగిసే విషయం కాదు. పరిశుభ్రతను గర్వం, బాధ్యత, శ్రేష్ఠత యొక్క నిరంతర సంస్కృతిగా మారుద్దాం' అని రాధాకృష్ణన్ అన్నారు.

## గోల్డెన్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**ఘట్కేసర్, సెప్టెంబర్, 25 (జనంసాక్షి):** దేవి నవరాత్రులు పురస్కరించుకొని ఘట్కేసర్ మున్సిపల్ పరిధి గోల్డెన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, గోల్డెన్ యువజన సంఘం సభ్యులు రామాంజి, నరేష్, కరుణాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.